
## అంగడి భూమిని భూ కబ్జాదారుల నుండి రక్షించాలి



మెయిన్‌లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 04 ఏప్రిల్, 2026 | పేజీలు : 06


# బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ప్రజల రవాణా ఇబ్బందులు తొలిగించడమే ధ్యేయంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం పరకాల నుండి ఢ్ండి వరకు వయా నవాబ్‌పేట,సుబ్బక్కపల్లి,సోమనపల్లి,అంకుశాపూర్, వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతులకు.ప్రయాణికులకు,విధ్యార్థులకు ప్రయాణం సులభతరం కావాలని వారి సౌకర్యాల మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రవేట్ వాహనాలపై ఆధారపడకుండా ప్రజలు సురక్షిత ప్రయాణాన్ని అందించడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు.అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కేంద్రన్ని ప్రారంభించారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.కొనుగొలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు,నీడవంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కర్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కెట్ కమీటి డైరెక్టర్ల లింగంపెల్లి కిరణ్ రావు,అన్ని గ్రామాల సర్పంచ్‌లు,మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామీణ మహిళా సాధికారత సాధనలో మౌలిక వసతులు కల్పన బలోపేతానికి మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగళపర్తి స్వామి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, వేణుగోపాల్‌రెడ్డి, రూప్లతండా సర్పంచ్ ఇషన్ నాయక్, రాఘవరెడ్డి, పెద్దపులి సతీష్, ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, మండల ఐకేపీ సీఏ భాగ్యలక్ష్మి, బుర్ర విజయలక్ష్మి, గ్రామైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో చిరస్థాయి స్థానాన్ని సంపాదించిన వీరుడు శివాజీ మహారాజ్

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రజల మనుసుల్లో చిరస్థాయి స్థానాన్ని సంపాదించిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు కందిక చెన్న కేశవులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అన్యాయానికి ఎదురు నిలిచి ప్రజల రక్షణ కోసం పోరాడిన శివాజీ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి చరిత్రలో నిలిచిపోయాడు. ప్రజల ఆస్థి, ఆత్మగౌరవం కాపాడడమే తన ధ్యేయంగా భావించిన ఈ మహారాజు పరిపాలనలో న్యాయం, సమానత్వానికి ప్రాధాన్యం ఇచ్చాడన్నారు. 1680లో వీరమరణం పొందినప్పటికీ, శివాజీ మహారాజ్ చూపిన మార్గం ఈనాటికి ప్రజలను ప్రేరేపిస్తుంది. దేశభక్తి, ధైర్యం, న్యాయపాలనకు ప్రతీకగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆయన అన్నారు.

## అభివృద్ధి కోసం అహర్నిషలు తపించిన వ్యక్తి నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:** స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధి కోసం ఆహోర్నిషలు తపించిన వ్యక్తి చింతకుంట్ల నరేందర్‌రెడ్డి అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నా రాజకీయ ఎదుగుదలకు ఆహోర్నిషలు కృషి చేశారని గుర్తు చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఆనారోగ్యంలో ఇటీవల మృతి చెందగా శుక్రవారం పట్టణంలోని ఎస్ కన్వెషన్ హాల్‌లో సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేని నివాళ్లు అర్పించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ 1987లో లెక్చరర్‌గా ఉండి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి తనకు అండగా ఉన్న వ్యక్తి చింతకుంట్ల నరేందర్‌రెడ్డి అన్నారు. 40 ఏళ్లు నాకు తోడుగా ఉన్నాడని, తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో కృషి చేశాడన్నారు. నరేందర్‌రెడ్డి మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని, స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధి కోసం అనునిత్యం తాపత్ర్య పడే వ్యక్తి ఇప్పుడు లేకపోవడం బాధాకరమన్నారు. వంద పడకల హాస్పటల్, ఇంటిగ్రేటెట్ కార్యాలయం, డిగ్రీ కళాశాల, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీ ఇలా ఎన్నో కవాలనే ఆయన కోరిక నెరవేరినప్పుడు ఆ ఫలాలు అందక ముందే మృతి చెందడం బాధాకరమన్నారు. మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే కోరేవారన్నా. నరేంరద్‌రెడ్డి కుటుంబానికి ఎళ్లవేలలా అండగా ఉంటానన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి లేని లోటు పూడ్చలేమన్నారు. పార్టీ కోసం ఆయన ఎంతో తపించేవారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, మార్కెట్ కమిటి ఛైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూరు దేవాలయ కమిటి ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నారుల మృతదేహాలను కడియం నివాలి**

చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు గూటం అకిరానందన్, నూనే మనోజ్‌కుమార్ ఈతకు వెళ్లి నీటిలో మునిగి చనిపోగా వారి మృతదేహాలకు కడియం శ్రీహరి నివాళ్లు అర్పించారు. మృతదేహాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇద్దరు చిన్నారు ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతి చెందడం బాధాకరమన్నారు. ఎంత్తో భవిష్యత్తు ఉన్న చిన్నారుల మరణం తట్టుకోలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట చిల్పూరు ఆలయ కమిటి ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, స్థానిక సర్పంచ్ భూక్యా మేనకా సుధాకర్, మండల నాయకులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**కాళేశ్వరం దేవస్థాన నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన దొడ్ల అశోక్ ను కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండలంలోని కుదురుపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సర్పంచ్ సమ్మి రెడ్డి మాట్లాడుతూ కుదురుపల్లి గ్రామస్థుడైన దొడ్ల అశోక్ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ పదవి పొందడం గ్రామానికి గర్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమురాజి యశోద,పాలకవర్గ సభ్యులు సోయం శశికాంత్,మారవేని మౌనిక,తలారి సమ్మయ్య,మాదరి మధు,కార్యదర్శి చల్లూరి ఇందిర,మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య,,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై పవన్ కుమార్ శుక్రవారం పట్టుకున్నారు.మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి అనుమతుల వివరాలు అడిగినట్లు ఎస్సై పవన్ కుమార్ వెల్లడించారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు నిర్ధారించి ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలంలోని రాపెల్లి కోట గ్రామంలో సర్పంచ్ కళ్ల గట్టయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గొర్లను వెట్టికి ఇవ్వకూడదని గొర్రెకాపరులను చైతన్యపర్చి పోరాటానికి సిధ చేసిన యోధుడు కొమురయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుబట్టి శ్రీశైలం,బట్టి దేవక్క శ్రీనివాస్,యాదవ సంఘం కమిటీ సభ్యులు అనుముల రవిందర్,కాట్రేవుల దేవేవందర్,మలవేని బానేష్,బట్టి రాకేష్,పర్శవేని రవి,తోట వెంకట స్వామి,తదితరులుపాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి సర్పంచ్ విరాళం

**ప్రజాపక్షం/ములుగు:**మండల కేంద్రంలోని ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూ.40,116ను గుడి నిర్మాణ నిధికి సమర్పించారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఈ గుడి నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కోటి, ఉప సర్పంచ్ అన్నవేన రాజు, మత్స్యశాఖ చైర్మన్ ఐలయ్య, ఉపాధ్యక్షులు సాంబయ్య ముదిరాజ్, పెద్ద మనుషులు సొప్పరి సారయ్య, మెట్టు సురేష్, నూనె నరేష్, పోల్ సుధాకర్, అలువాల చిన్న అయిలయ్య, అన్నవేణ సారంగం, శ్రవణ్, పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ ఆయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో 15,16 సంవత్సరాలు వయసులోనే కడవెండి గ్రామంలో ఇసునూరి రామచంద్రారెడ్డి దొరల పెత్తందారుల రజాకారులపై పోరాడి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ధైర్యంతో ముందుకు పోయి బహుజన్ ప్రజలను అందర్నీ కలుపుకొని పోయారని అన్నారు. రజాకారులు చేస్తున్న అరాచక చర్యలపై తీవ్రంగా ఖండిస్తూ జనగామ ప్రాంతంలోని అన్ని సంస్థానాల్లో పోరాట చేసిన బహుజన బిడ్డ అని, దున్నేవాడిదే భూమి అని అందరికీ భూమి ఇప్పించడం, శిస్తును కట్టకుండా నిరోధించడం, పెత్తందారులు చేసే అటువంటి అరాచక చర్యలను ఖండిస్తూ బహుజన విముక్తులను చేసిన ఒక గొర్రె కాపరుల యాదవ ముద్దుబిడ్డ కు జోహార్లు అర్పిస్తూ ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన ధీరుడు అని తెలిపారు.గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందని వివరించారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి, వారి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌ది, బీఆర్ఎస్ పార్టీది అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, మేకల బాబు రావు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కోటేశ్వర్ రావు, సదాంత్, కోటి లింగం, నాయకులు రఘు, ఉదిత్, శ్రీనాథ్, రాజు యాదవ్, మహమూద్, సారిక, రామ్మూర్తి, బిక్షపతి, శ్రీధర్, మహేందర్, సాంబయ్య, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలు కొనసాగించాలి

### కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బోడిగే సతీష్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలను యువత కొనసాగించాలని తెలిపారు. జనగామ తాలూకా కడివెండి గ్రామానికి చెందిన దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూర్ దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా పోరాడి 19వ ఏటనే అమరుడైన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, అకుట్ ప్రెసిడెంట్ ఆచార్య వెంకటరామిరెడ్డి,కేయూ అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, ఐక్యూఎస్ సి సంచాలకులు ఆచార్య నరసింహ చారి, స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్తారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ,డాక్టర్ చిర్ర రాజు, యూనివర్సిటీ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సూర్యం, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, కేయూ పీఆర్ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నుండే ఫీజులు వసూలు అశనిపాతం

### ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఫీజులను ప్రభుత్వం చెల్లించనిచో వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల నుండే వసూలు చేసుకోవాలని ఆ తరువాత ప్రభుత్వం చెల్లిస్తే దాన్ని విద్యార్థులకి వాపసు ఇవ్వాలని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు రాష్ట్ర హైకోర్టు సూచించడం పేద విద్యార్థులకు అశనిపాతం లాంటిదని . విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు హైకోర్టుకు వెళ్లడంతో ఈ సూచన చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ బడుగు బలహీన వర్గాల విద్యార్థి వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రూపాయలు మూడు లక్షల_్మని ఇచ్చిన హామీ నీటి మీది రాత లేనా అని ప్రశ్నించారు. ఈనెల 8వ తేదీన ఇంజనీరింగ్ కళాశాలల ఆందోళన కార్యక్రమాలు ప్రకటించక ముందే పాత రియంబర్స్ మెంట్ బకాయిలు సుమారు 7000 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలతో పాటు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు మక్క కోనుగులు కేంద్రం ప్రారంభం

**ధర్మసాగర్/ప్రజాపక్షం:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో నేడు శనివారం మక్క కోనుగోలు కేంద్రం స్టేసన్ ఘనపూర్ యంఎల్ఎ కడియం శ్రీహరిప్రాధమిక సహకార సంఘం ఆధ్వర్మంలో మక్క కోనుగులు కేంద్రం మరియు వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రారంభం చేయటం జరుగుతుందని శుక్రవారం ఎఓ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల రైతులు విజయవంతం చేయాలని కోరారు.

## ధర్మసాగర్ మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**ధర్మసాగర్/ప్రజాపక్షం:**హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని 19గ్రామలో రోమన్ క్యాథలిక్ చర్చ్ విచారణ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తి శ్రద్దలతో ఘనముగాగుడ్ ప్రైడే వేడుకలు జరుపుకున్నారు.ధర్మసాగర్ బస్టాండ్ నుండి ధర్మసాగర్ రిజ్వయర్ సహాయ మాత కోండ వకు సిలువ మార్గం నిర్వహించారు.ఈసందర్బంగా ఫాదర్ జోజి బాబు మాట్లాబుతూ.క్రీస్తు మానవాళి పాప వియోచన కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజు అని తెలిపారు.ప్రేమ,క్షమ,త్యాగం,అనే మహోన్నత విలువలను మన జివితల్లో పెంపోందించుకోవాలని సందేశం ఇచ్చారు.ఈకార్యక్రమములో సంఘపేద్దలు క్రైస్తవ భకులు తదితరులు పాల్గోన్నారు.

## విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు నాయిని విశాల్ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయిని శ్రీగోదా విష్ణు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని చెప్పారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.అనంతరం విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## నేడు సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ వరకు జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనుల పురోగతిపై నేడు రాష్ట్ర దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆధ్వర్యంలో దేవస్థానం కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.సరస్వతి అత్య పుష్కరాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.30.63 కోట్ల నిధులు కేటాయించి వివిధ శాఖల ఆధ్వర్యంలో పనుల నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ సమీక్షంచనున్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/కాటారం:**ఛత్రపతి శివాజీ వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఛత్రపతి శివాజీ ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష ప్వంచదన లభించింది,ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలు,యువకులు,వ్యాపారస్తులు,ప్రభుత్వం ఉద్యోగులు,స్వచ్ఛంద సంస్థల సభ్యులుఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని రక్తదానంతో వేర్కొరి ప్రాణబూలాను కాపడవచ్చని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఈ సందర్భంగా శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు రక్త దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవికాలం ఎండలు మండుతుండడంతో మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకై గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గర్వం దుల యాదలక్ష్మి స్మారకార్థం మండల కేంద్రం లోని అండర్ పాస్ వద్ద చలివేంద్రం ఏర్పాటుచ యగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ ముఖ్య అతిథు లుగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఇప్పటికే మండిపోతూ ఉండడంతో వివిధ పనుల కోసం మండలంలోని మారుమూల గ్రామాల నుంచి ఇక్క డకు వచ్చే ఎంతో మంది దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు, లక్ష్మి వైన్స్ ఓనర్స్ గర్వందుల లక్ష్మయ్య గౌడ్, అశోక్ గౌడ్, అనిల్‌గౌడ్, అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు అంజయ్యగౌడ్, మల్లేష్, వెంకట్ నాయక్, మాజీ ఎంపీటీసీ బిక్షపతి నాయక్, బీజేపి నాయకులు సాయిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలు చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవిలో పిల్లలు చెరువులు, కుంటలు, నీటి నిల్వలు ఉండే ప్రదేశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. మండలంలోని నిడిగొండ పెద్ద చెరువువ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక హెచ్చరిక పేరుతో నీటిలో పిల్లల భద్రత...మీ బాధ్యత అంటూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని రాజమహేంద్ర నాయక్ సందర్శించి పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలు ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో వెనుక, ముందు ఆలోచించకుండా చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటారని, అలాంటి సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా ముందు జాగ్రత్తలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి నరేష్, సర్పంచ్ బొమ్మ వీరస్వామి, లక్ష్మారెడ్డి, రాజు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** కరుణ, దయ, ప్రేమ, శాంతి త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని సిఎస్ఐ సెయింట్ జాన్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఎస్ జోసఫ్ కిషోర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పలు చర్చలలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జోసఫ్ కిషోర్ మాట్లాడుతూ, ప్రపంచ మానవళి కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నతమైన వ్యక్తి యేసు ప్రభువుల వారు అని కొనియాడారు. సమాజంలో శాంతి, కరుణ ప్రేమ ఈ మానవాళికి పంచిన ప్రేమ మూర్తి అని అన్నారు. ఈ లోక పాప పరిహారధమై సిలువలో ప్రాణ త్యాగం చేశాడని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. వేడుకల్లో సిఎస్ఐ సంఘ సెక్రటరీ ఎస్ రవికుమార్, ట్రెజరర్ టైసన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష

**ప్రజాపక్షం /వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం గురువారం వేలేరు మండలంలోని 14 గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో బాగంగా ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలలో ప్రభుత్వ పథకాలు గ్రామఅభివృద్దిపై స మీక్షా సమావేశాలు నిర్వహించగా పీచరలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,వేలేరులో తహశీల్దార్ కోమి హాజరై మాట్లాడారు,గ్రామసమస్యలు శాంతి భద్రతలు,రాష్ట్రప్రభుత్వ పథకాల తీరు తెన్నులు,మహిళా సాధికారత,అభివృద్ధి పనులు,పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యే శ్రద్ధ వహించడమే కాకుండా గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం,బ్యాంక్ లింకేజీ ద్వారా అదనపు రుణాలు,సాగునీటి ఎద్దడి,తాగు నీటి సమస్యలు,ఉపాధీ హామీ పథకం వసతులే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పింఛన్‌లు,రైతు భరోస,కళ్యాణ లక్ష్మీ,మహాలక్ష్మీ తదితర పథకాలపై వివరాలు తెలియ జేశారు, గ్రామాలకు మంజూరైన నిధులు,ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులు,ఇంకా చేయాల్సిన పనులపై సమగ్రంగా సమీక్షించారు.భవిష్యత్తులో గ్రామసమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవాలసిన చర్యలపై సమీక్షసమావేశం నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలలో విస్తృతంగా చర్చించారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీప్రసన్న,ఎంఆర్ఒ కోమి,స్పెషల్ ఆఫీసర్ రవిందర్‌సింగ్,ఎస్‌బిఐ వేలేరు బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి,డాక్టర్లు వైశాలి,నవీన్ కుమార్,సర్పంచ్‌లు బిల్ల యాదగిరి,హనుమకొండ మనోజ్‌కుమార్,కూరపాటి అశోక్,అనితనర్సింగారావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,గ్రామపాలక వర్గాలు,ప్రభుత్వ అధికారులు వివిధ గ్రామాల ప్రజలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యుపీడబ్ల్యు సింన్డ్రోమ్‌కు విజయవంతమైన చికిత్స

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గుండె వేగంగా కొట్టుకోవడం సమస్యతో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళకు వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు.గత మూడు నెలలుగా రోగికి తరచుగా గుండె వేగం ఒక్కసారిగా పెరిగి నిమిషానికి 250 బీట్ల వరకు నమోద వుతూ ఉండేది. వైద్య పరీక్షల్లో ఆమెకు సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియా (ఎస్వీటి) సమస్య ఉన్నట్లు గుర్తించారు.అనంతరం నిర్వహించిన ఈసీజీ పరీక్షల్లో గుండె విద్యుత్ ప్రసరణ వ్యవస్థలో అదనపు మార్గం ఉన్నట్లు తేలడంతో దీనిని (గుండె విద్యుత్ ప్రవాహంలో సమస్య) సింన్డ్రోమ్ గా నిర్ధారించారు.కార్డియాలజీ నిపుణులు ముందుగా ఎలెక్ట్రోఫిజియాలజీ స్టడీ (ఈఎఫ్ఎస్) ద్వారా గుండెలోని అసాధారణ విద్యుత్ మార్గాన్ని ఖచ్చితంగా గుర్తించి, అనంతరం రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ ద్వారా ఆ మార్గాన్ని తొలగించారు.ఈ కేసులో గుండె ఎడమ వైపున ఉన్న అదనపు మార్గాన్ని చేరుకోవాల్సి రావడంతో ట్రాన్స్‌సెప్టల్ పంక్చర్ అనే ప్రత్యేక విధానాన్ని ఉపయోగించి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ క్లిష్టమైన ప్రక్రియను ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని విజయవంతంగా నిర్వహించారు.చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం ఆరోగ్యంగా సాధారణ జీవితం గడుపుతున్నారు.ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో డాక్టర్ సంతోష్ మోదాని మాట్లాడుతూ డబ్ల్యు పీడబ్ల్యు రిధమ్ సమస్యలను సమయానికి గుర్తించి సరైన చికిత్స తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.



## పోలీస్ డ్యూటీ మీట్‌లో రాణించిన పోలీస్ పిఆర్ఓ మోహన కృష్ణ

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు సంబంధించి శుక్రవారం రాత్రి నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలిసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.



## పిల్లల సరదా ఆట విషాదం కావొద్దు

### యువత గంజాయి కి బానిస కావొద్దు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేస్తున్నాయి. వార్షిక పరీక్షలు దగ్గర పడుదుతుండటంతో స్కూళ్లకు సెలవు ప్రకటించే అవకాశాలు ఉండడంతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సూచించారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి. సెలవులు వచ్చేయడంతో ఇక పిల్లలు ఊర్ల బాట పడతారని అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. ఇక సెలవుల్లో పిల్లల ఆటకు అంతే ఉండదు. ప్రస్తుతం చదువు కూడా ఏమీ లేకపోవడంతో ఆటల్లో పడుతుంటారు. ఇందుకు పెద్దలు కూడా అడ్డు చెప్పరు. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక ఊర్లల్లోకి వెళ్లే చిన్నారులు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువుల వద్దకు వెళ్తుంటారు. అయితే బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు లేకపోలేదు.క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించే దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. వ్యక్తిగత, సామాజిక ప్రగతికి అడ్డంకి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధం. చేతబడి, దెయ్యాలు, జ్యోతిష్యం వంటి గుడ్డి నమ్మకాలను విడనాడి, ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించాలి. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి, నరదృష్టి, క్షుద్రపూజలు వంటి మూఢాచారాలను పాటించకూడదన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు,ప్రభువైన యేసుక్రీస్తు అనుభవించిన బాధలు,అవమానాల దిద్దుబాటుచర్యలుగా రోమన్ క్యాతలిక్ సంఘస్తులు సాంప్రదాయ పద్ధతులతో నిర్దిష్ట ప్రార్థనలు,ఆరాధనలు చేస్తూ ప్రభువైన యేసుక్రీస్తుకు వ్యతిరేఖంగా ఉన్నవారి పాపాలను సరిచేయడంకోసం క్రీస్తు సిలుధారణతో వీధుల వెంటా భక్తి పాటలాలను ప్రదర్శించారు కార్యక్రమంలో ఫాదర్ ఎర్ర కిరణ్,సిస్టర్లు అలీస,రజిత,దివ్య,జైశా,పాస్టర్ సంపత్,సంఘస్తులు పాల్గొన్నారు.

## జంగం రాజమ్మ కుటుంబానికి వాస్విక్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని కట్కూరు గ్రామానికి చెందిన జంగం రాజమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్, వార్డు మెంబర్లు భాస్కర్, సతీష్, ప్రమోద్, శ్రీమణి చంద్ర, ఆంజనేయులు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మాధపురం ప్రాథమిక పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని ఎంపీపీఎస్ మాధాపురం పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ డా. జి కళావతి మాట్లాడుతూ చిన్నారి బాలబాలికలకు పాఠశాల వార్షికోత్సవం ఒక మంచి జ్ఞాపకంగా ఉంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక, హార్దిక తోడ్పాటును అందిస్తున్నటువంటి బిల్ల ఫౌండేషన్ బాధ్యుడు, హెచ్ఎం లలిత భర్త బిల్ల రమేష్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సృజన్, సర్పంచ్ పంచాల శ్రీధర్, సర్పంచ్ భాగ్య నాయక్, ఉప సర్పంచ్ యాకూబ్, స్కూల్ అభివృద్ధి ప్రధాత బిల్ల రమేష్, హెచ్ఎం వెంకన్న, రమేష్, రమేష్, చంద్రయ్య, శంకరయ్య, తిరుపతిరెడ్డి, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాల దీపక్ అంతర్జాతీయ బైక్ యాత్ర విజయవంతం

**ప్రజాపక్షం / జనగామ :** జనగామ పట్టణానికి చెందిన మోర్తాల దీపక్ జనగామ నుండి భారతదేశ యాత్రతో పాటు నేపాల్ వరకు అంతర్జాతీయ బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. నేపాల్‌లోని అత్యంత ఎత్తైన మార్గాలు 13వేల 100 అడుగులు ఎత్తు ఉన్న అప్పర్ ముస్తాంగ్ లోయర్ ముస్తాంగ్ వంటి హై అల్టిట్యూట్ ప్రాంతాలను చేరుకున్నారు. ఇన్నర్ లైన్ బైక్ పర్మిట్ తీసుకొని ప్రత్యేక ప్రాంతాలను సందర్శించడం గర్వకారణమని జనగామకు చెందిన పలువురు కొనియాడారు. కఠినమైన రోడ్లు, పూర్తిగా ఆఫ్‌రోడ్ మార్గాల్లో సాగిన ఈ ప్రయాణం సుమారు 5వేల 300 కిలో మీటర్లు ఎంతో విజయం, ధైర్యంగా, సహనంతో పట్టుదలతో ముందుకు సాగినందుకు పలువురు దీపక్‌ను అభినందించారు.

## దొడ్డి కొమురయ్యకు నివాళి



**ప్రజాపక్షం/జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదులు దొడ్డి కొమురయ్యకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. హైదరాబాద్ రోడ్డులోని కల్లెం క్రాస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానిక పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన నాయకులు దొడ్డి కొమురయ్య అన్నారు. కొమురయ్య వీర మరణంతో తెలంగాణ ప్రాంతంలో ఉద్యమము ఉవ్వెత్తున సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై సుధాకర్, బిసి సంఘం నాయకులు కన్నా పరశురాములు, వైకుంఠం, మల్లయ్య ఓబిసి సెల్ నాయకులు చింతకింది మల్లేష్, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి జాయ మల్లేష్, మోటే శ్రీనివాస్, దూడల సిద్ధయ్య, మేకల సమ్మయ్య, నోముల సోమయ్య, బోరెల్లి సిద్దులుతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కోసం రద్దీ షాపుల వద్ద సందడి

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో గురువారం రేషన్ దుకాణాల వద్ద అపూర్వమైన రద్దీ కనిపించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఏప్రిల్, మే, జూన్, నెలల కోటా కింద బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడంతో తెలుపు రేషన్ కార్డు దారులు పెద్ద సంఖ్యలో షాపుల వద్దకు తరలివచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుండే రేషన్ దుకాణాల ముందు లైన్లు కట్టిన ప్రజలు తమ వంతు కోసం ఎదురుచూశారు. ఒక్కసారిగా భారీగా ప్రజలు రావడంతో కొన్ని చోట్ల తోపులాటలు, గందరగోళం నెలకొన్నాయి. అయితే సంబంధిత డీలర్లు, సిబ్బంది ప్రజలను క్రమబద్ధంగా నిలబెట్టి బియ్యం పంపిణీ చేపట్టారు. తహసీల్దారు వేముల రాజకుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రేషన్ బియ్యం పంపిణీతో మండలంలోని గ్రామాల్లో ఉత్సాహభరిత దృశ్యాలు కనిపించాయి.

## ఘనంగా హనుమాన్ శిఖర కలశ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ గ్రామ శివారులోని సిక్కుల గురుద్వార ప్రాంగణంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్మాత్మిక వాతావరణంలో నిండిపోయింది. మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన మనుబోతుల పూర్ణచంద్రారెడ్డి విజయలక్ష్మి దంపతులు ఆలయ శిఖరానికి కలశాన్ని సమకూర్చగా, అర్చకులు వేద పండితులు శ్రవణ్‌కుమార్, గోపాలకృష్ణమూర్తి శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ, అష్టదిక్పాలక పూజలు, వాస్తు మండపారాధనతో పాటు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం శ్రీ అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి శిఖరంపై కలశాన్ని ప్రతిష్టించి కుంబాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మనుబోతుల కుటుంబ సభ్యులు, సిక్కు గురుద్వార ప్రతినిధులు దర్బార్ సింగ్, పాల్గొన్నారు.

## బాధితునికి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తిః** మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన నమోజు రాజు ఇటీవల ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా శుక్రవారం బాధితున్ని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు పుల్ల ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో అవినీతి నిజమే..!

### నలుగురు అధ్యక్షులు మృతి.. మిగిలింది ఒక్కరే..




**ప్రజాపక్షం/చెన్నారావు పేట :** పదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలు జరిగిన విషయం వాస్తవమేనని పలువురు సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1957లో స్థాపించారు. అప్పటినుంచి నేటి వరకు సుమారు ఐదుగురు సంఘం అధ్యక్షులుగా కొనసాగారు. అయితే ప్రధానంగా ఐదుగురు అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు ఒకరే ఉన్నారు. నలుగురు మృతి చెందారు. సహకార సంఘంలో పదేండ్ల కాలంలో సుమారు ఐదు కోట్ల అవినీతి జరిగిందని అధికారుల విచారణలో తెలిసినప్పటికీ కేవలం ఇప్పటికే కోటి 80 లక్షలకు రికవరీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేసారే తప్ప వసూలు చేయడంలో అధికారులు వెనకడుగులు వేస్తున్నారని పలువురు సంఘ సభ్యులు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. సంఘంలో అధ్యక్షులు ఉన్నప్పుడే భారీగా అవినీతి జరిగిందని సభ్యులు చెప్తున్నారు. నలుగురు అధ్యక్షులు మృతి చెందడంతో జరిగిన అవినీతి డబ్బులను రికవరీ చేసేనా..? లేదా.. కాలయాపన చేస్తున్నారా అని సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘం రాజకీయాల అడ్డగా మారిందని చెప్తున్నారు. సంఘానికి ఆదాయం పెంచాలని ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో నాయకులు ఉద్దెరా పోయించుకొని నేలలు గడిచిన తిరిగి చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. జరిగిన అవినీతిపై సి.ఒ దగ్గర సభ్యులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఏది ఏమైనా జరిగిన అవినీతిపై అధికారులు రికవరీ చేసేలా చూడాలని సంఘ సభ్యులు కోరుతున్నారు.

# చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ తీయొద్దు

**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రభుత్వం ఏటా టెస్కో (తెలంగాణ చేనేత సహకార సంఘం)కు ఇచ్చే ఆర్డర్లను రద్దు చేయడం సమంజసం కాదని రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 2026 27 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు యూనిఫామ్ తయారీ కోసం టెస్కోకు ఇచ్చే రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేయడం అంటే చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ కొట్టడమేన్నారు. వివిధ సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను సైతం ఇవ్వకపోవడంతో చేనేత కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థులకు దుస్తులు కుట్టిచ్చే బాధ్యతను చేనేత సహకార సంఘమే చూస్తుండగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఏటా జనవరిలో వచ్చే ఆర్డర్ ఏప్రిల్ వచ్చినా రాకపోవడంతో కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే ఆర్డర్లను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు సరైన పని లేక ఆందోళన చెందుతుండగా, ప్రభుత్వం సైతం ఇచ్చే ఆర్డర్లను విరమించుకోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను చేనేత సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక పురోగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తెలంగాణ మొదటి పోరాట యోధుడు : దొడ్డి కొమురయ్య

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రైతాంగ చరిత్రలో అజరామమైన పేరుగా నిలిచిన మహాయోధుడు దొడ్డి కొమురయ్య అని, 1927లో జన్మించిన ఈ యోధుడు, కేవలం 19 ఏళ్ల చిన్న వయస్సులోనే 1946లో ప్రాణాలు కోల్పోయినా, ఆయన చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి తరతరాలకు దారి దీపంగా నిలిచిందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాలు, దోపిడీలు అతి దారుణంగా ఉండేవని, దొరల అధికారం, వెట్టి చాకిరి, బలవంతపు వసూళ్లు ప్రజల జీవితాలను నరకయాతనంగా మార్చాయి. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా రైతులు ఒక్కటయ్యే సమయాన, దొడ్డి కొమురయ్య, ముందుండి పోరాటానికి నాయకత్వం వహించాడు. ఆయుధాలు లేకపోయినా, అణగారిన ప్రజ ల పక్షాన నిలబడి ధైర్యంగా ఎదిరించిన తీరు ఆయనకు ప్రత్యేకంగా నిలబెట్టింది. 1946లో జరిగిన సంఘటనలో, దొరల అనుచరులు జరిపి కాల్పుల్లో దొడ్డి కొమురయ్య వీర మరణం పొందాడు. ఈ ఘటనతో తెలంగాణ ప్రాంతమంతా ఉప్పొంగి, రైతాంగ ఉద్యమం మరింత వేగం అందుకుంది. ఆయన త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి నిప్పుకణంలా మారింది. దొడ్డి కొమురయ్య జీవితం ఒక సాధారణ యువకుడు ఎలా ప్రజల హక్కుల కసం మహా యోధుడిగా మారగలడో చూపించిన గొప్ప ఉదాహరణ. ఆయన త్యాగం ప్రజాస్వామ్యానికి, సమానత్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్‌రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై గీత కార్మికుని వినూత్న ప్రచారం

### హెల్మెట్ ధరించి తాటి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు..



**ప్రజాపక్షం/నర్సింహులపేటః** మండంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామంలో ఓ గీత కార్మికుడు హెల్మెంట్ పై వినూత్న ప్రచారం చేపట్టాడు.గ్రామానికి చెందిన గండి కమలాకర్ వృత్తి రీత్యా గీత కార్మికుడు.ఇటీవల గ్రామంలో పోలీసు శాఖ ఆద్వర్యంలో బైక్ నడిపే వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని నో హెల్మెట్ నో ఏంట్రీ పేరుతో విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో హెల్మెట్ ధరించి వినూత్న ప్రచారం చేశాడు. యువతలో,బైక్ నడిపే వాహనదారులలో,సమాజంలో కొంచెం మార్పు తేవాలన్నదే తన కోరికన్నారు. తన వద్దకు కళ్ళు తాగేందుకు వచ్చే ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధరించాలని ,ఒకవేళ హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏటా రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది మృతి చెందుతున్నారని దీని వినియోగం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వివరించాడు.కాగా అక్కడున్న కొంత మంది కమలాకర్ హెల్మెట్ ధరించి తాటి చెట్టు ఎక్కే పోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.దీంతో ఆ పోస్టు కాస్త సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ వైరల్ గా మారింది. పోటోలను చూసిన ప్రతి ఒక్కరు ఆయనపై ప్రశంశల జల్లులు కురిపిస్తున్నారు.

## గోవిందరాజస్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః** వరంగల్ నగరంలోని శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం రెండవ రోజు దుర్గేశ్వర స్వామి ఆలయం మీదుగా పిన్నవారి వీధి చిన్న కోనేల ఎల్లం బజారు నుండి సాయంత్రం వరకు మెయిన్ రోడ్డు సత్య హాస్పటల్ వరకు చేరుకోనుంది. ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథ సారథి, చింతాకుల సునీల్ పర్యవేక్షణలో వైభవంగా పురవీధుల గుండా స్వామి వారి రథ యాత్ర కొనసాగుతుంది. స్థానిక కార్పొరేటర్ గందే కల్పనా నవీన్‌లు స్వామివారికి వస్త్రాలు సమర్పించి పాదయాత్రలో పాల్గొన్న ముదిరాజులకు అర్చక స్వాములకు కండువాలు కప్పి సత్కరించారు. కార్పొరేటర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవిందుల రథయాత్రలో ఎంతో విశేషం ఉందని అన్నారు. పూర్వం నుండే సకల కులాల వారిని సంఘటితం చేయడంలో స్వామివారి రథ యాత్ర అద్భుతమని పేర్కొన్నారు. వడ్రంగి వారు రథానికి మరమ్మత్తులు కుడుతారు. కుమ్మరి వారు కొత్త కుండలతో దృష్టి అన్నం వండుతారు. రజకులు దిష్టి తీస్తారు. మున్నూరు కాపులు రథానికి తాడులు కడతారు, కురుమలు పూలదండలు తెస్తారు. మాదిగలు డప్పు మోతలు మోగిస్తారు. కుమ్మ వారు రథ చక్రాల బిగింపు చేస్తారు. ముదిరాజులు రథ సారధులుగా ముందుండి పురవీధుల మీదుగా ఉరేగింపు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రథ సారథులు పద్మ శ్రీనివాస్, మహేష్ వలసకూరి గోపి, యాట వీర ప్రతాప్, గుండ్ర చందర్, గణేష్, నర్ర రాజేష్, శివ, పొన్నాల వేణు, నరహరి బాలు, కూరాకుల అరున్, నవీన్, అర్చక బృందం, గోవిందరాజస్వామి ఆలయం వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః** తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్‌లో గ్రామసభ కార్యక్రమంలో 32వ కార్పొరేటర్ పల్లం పద్మ రవి అధ్యక్షతన మహిళ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని చాలా వేగంగా అమలు చేసి ప్రజలందరి మన్ననలు పొందుతుందని, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్తు, ఫ్రీ బస్సు లాంటి గొప్ప పథకాలు, అమలు చేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, కార్పొరేటర్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కత్తెరశాల వేణుగోపాల్, పల్లం రవి, నాగరపురి సంజయ్ బాబు కల్పన, డివిజన్ అధ్యక్షులు సందీప్, మహిళా అధ్యక్షురాలు రాజమణి, వార్డు ఆఫీసర్లు రాజేశ్వరి, విద్యుత్ శాఖ ఏఈ సంపత్, ఆర్ఐ కీర్తన్, సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ఓబిలు, డివిజన్ ప్రజలు పెద్దయెత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాల వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/రాయపర్తిః** మండలంలోని సన్నూరు గ్రామంలోని బస్టాప్ సమీపంలో తొర్రూరు బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికుల కోసం దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రయాణికులు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. వేసవికాలం మూడు నెలలు చలివేంద్ర నడిచేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని అన్నారు. చలివేంద్ర ఏర్పాటు చేసిన బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ, కోఆర్డినేటర్ ఇన్ సరిత, ఉప సర్పంచ్ చీకటి కరుణాకర్, వార్డు మెంబర్ మనిషా, కారోబార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రాపెల్లి కోట, బెగ్లూర్ గ్రామాలలోని యోసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాల్లో పాస్టర్స్ జోసెఫ్, ప్రకాష్, సురేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పలు గ్రామాల విశ్వాసులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పోలేరమ్మకు బోనాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం పోలేరమ్మ దేవతకు బోనాలు రథము గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి ఆటపాటలతో డబ్బు చప్పుల నడుమ పోలేరమ్మ దేవతకు గోవిందా గోవిందా నామస్మరణతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలు చూడడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో జనసముద్రమైంది.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలోని కురుమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కురుమ కులస్తుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం వ్యక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన ఆధయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబాసి సంజీవ్ శ్రీనివాస్ ఇస్తారి, రాజ్యం, బాగులు, కుమార్, పరశురాములు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ దంపతుల కుమారుని వివాహ మహోత్సవం శుక్రవారం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తహా ప్రారంభం

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని శుక్రవారం మర్పల్లి గ్రామలో హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తహాప్రారంభిస్తున్నట్లు అలయ కమిటీ సభ్యులు అన్నారు అన్నదాన ఈ కార్యక్రమంలో శ్రీదాస్ అంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా అఖండ హరినామ సప్తహ ప్రవచనాలు పార్ట్ కీర్తన హరి జాగరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం అఖండ హరినామ సప్తః ముగింపు సందర్భంగా అంబదాస్ మహారాజ్ పండరిపూర్ కీర్తనలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని పలు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కూతురు, కుమారుల, వివాహానికి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మెదక్ జీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీశేరి సుభాష్ రెడ్డి హాజరై పలువురిని ఆశీర్వదించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో మంజీరా గార్డెన్ లో మిన్పూర్ మాజీ ఎంపీటీసీ బీస గోపాల్ కుమారుడు సంతోష్ కుమార్, సుధారాణిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు ఎంకేపల్లి గ్రామానికి చెందిన బద్రి లక్ష్మణ్ కూతురు వివాహానికి, అలాగే అబ్లాపూర్ గుండయ్య కుమారుడి వివాహానికి హాజరై. వధూవరులను ఆశీర్వదించారు. వీరి మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, రైతు బంధు మాజీ అధ్యక్షులు సోములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గురుమూర్తి గౌడ్, లింగా రెడ్డి, శ్రీనాథ్ రావు, బద్రి మల్లేశం, నాయకులు దుర్గయ్య, ఏసు, కిరణ్, స్రవంతి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన అందరి బాధ్యత



**ప్రజాపక్షం/నర్సింహులపేటః** తెంలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిలో నిలుస్తుందని,అయన అశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదవ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు.ఆయన చూపిన ధైర్యం,త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోని సమాజ అభివృద్ధికి సహకరించాలన్నారు. నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గోప్ప యోధుడని రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాస యాకయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్, బీజేపీ మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, హమలీ సంఘం మండల అధ్యక్షులు సూరబోయిన మల్లయ్య, రేఖ శ్రీను, తండా యాకయ్య, సూరబోయిన వీరన్న, వీరబోయిన అశోక్, సమ్మెట రమేష్, బోగి అనిల్, భూక్య రెడ్యా పాల్గొన్నారు.

## సురభిలో అరుదైన గుండె శస్త్ర చికిత్స....



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట అర్బన్ మండలంలోని సురభి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలను సురభిలో మొట్టమొదటి సారిగా కార్టో త్రీడి ఎలోక్ట్రో అనాటమికల్ మ్యాపింగ్ సాంకేతికతను ఉపయోగించి రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా అత్యాధునిక శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు సురభి ఆసుపత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన నలుగురు పేషంట్లు గుండె దడతో ఆసుపత్రికి రాగా సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వంశీ,అనస్తీషియా డాక్టర్ విక్రమ్ నేతృత్వంలో కార్టో త్రీడి ఎలోక్ట్రో అనాటమికల్ మ్యాపింగ్ సాంకేతికతను ఉపయోగించి రేడియోఫ్రీక్వెన్సీ ద్వారా చికిత్స చేశామని,సర్జరీ తర్వాత పేషంట్లు క్షేమంగా ఉన్నారన్నారు. కార్పోరేట్ ఆసుపత్రిలో జరుగని చికిత్సను సురభి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చేశామన్నారు. సురభి ఆసుపత్రి చైర్మన్ హరీందర్‌రావు ఆశయానికి అనుగుణంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** అబద్ధాలు ఆడడంలో కడియం ను మించిన వాళ్లు తెలంగాణలో ఏ నాయకుడు లేడని, బీ ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న వారిని విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ చౌదరిపల్లి శేఖర్ కుమార్, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి వారు హాజరై, బీ ఆర్ఎస్ పార్టీమాజీ మండల అధ్యక్షులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, సేవెల్లి సంపత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత రెండు సంవత్సరాలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, వారు పేర్కొన్నారు. మండలం లోని కళ్లెం, నుండి జీడికల్ వెళ్లే, రోడ్డును 3 నెలల్లో వేయిస్తానని, మాట మర్చిపోయాడని, ఇప్పటికీ ఆ రోడ్డు గుంతల మాయమై, ప్రమాదంలో జరిగే అవకాశం ఉందని, ఇప్పటికైనా కడియం శ్రీహరి కళ్ళు తెరిచి, రోడ్డు మరమ్మత్తులను, ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి ఒక వెన్నుపోటు దారుడని,, ఒకప్పుడు ఎన్టీఆర్ ను చంద్రబాబును, కెసిఆర్ వెన్నుపోటు పొడిచిన ఘనుడు కడియం శ్రీహరి అని, అబద్ధాలు ఆడడంలో ఆయన ఒక పెద్ద గనుడని ఆయనపై మండిపడ్డారు. 6 గ్యారెంటీలను కాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అవి గాలిలోనే తిరుగుతున్నాయి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అధికార పార్టీ వారు ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని వారిని వదిలిపెట్టే సమస్య లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చేసిన అన్చితమైన పోస్టులను, వ్యాఖ్యలు చేసిన వారిపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో, ఇది అది చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కేమిడి యాదగిరి, ఉప సర్పంచ్, గట్టగల్ల పెద్దరాజయ్య, నాయకులు ఎడ్ల రాజు గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, బండ చంద్రమౌళి, బెజ్జం అశోక్, ఉప్పలయ్య, కృష్ణ, నర్సయ్య, పరుశరాములు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## శివంగి సంధ్యారెడ్డికి రెడ్డి సంక్షేమ సంఘం ఘన సన్మానం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల లోని పసర గ్రామానికి చెందిన రెడ్డి సంధ్యారెడ్డి ని మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు మండల కమిటీ అధ్యక్షులు సూది రెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమం లో సంధ్యారెడ్డి ప్రతిష్టాత్మకమైన శివంగి ఆత్మీయ పురస్కారం అందుకున్న సందర్భంగా మండల కమిటీ సభ్యులు ఆమెను అభినందించారు సన్మాన కార్యక్రమంలో సంఘ సభ్యులు సంధ్యారెడ్డిని శాలువాతో సత్కరించి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి భూమిరెడ్డి అంతిరెడ్డి సత్యనారయణ రెడ్డి మిరియాల యాదగిరి రెడ్డి రావుల సంపత్ రెడ్డి కొమ్ముర సంజీవ రెడ్డి వెంకట పాపిరెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డి కర్ర సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

## హెల్మెట్ దరిస్తేనే ప్రయాణం సురక్షితం

**ప్రజాపక్షం/మరిపెడః** ద్విచక్ర వాహనాలపై ప్రయణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదల నుండి రక్షణ పోంది సురక్షితంగా గమ్యస్థానలకీ చేరలనీ మరిపెడ ఎస్ఐ వీరభద్రరావు పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పి శభరీష్ ఆదేశాలతో మండలంలోని ఉల్లేపల్లి,తాళ్ళూఊకల్,మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని 8,9 వార్డులలో వంద శాతం హెల్మెట్ ధరించి ప్రయాణించేలా మరిపెడ పోలీస్ శాఖా ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి,అవగహన కల్పించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణించే వారికి ఈయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి సంవత్సరం కేవలం హెల్మెట్ ధరించక చాలా మంది ప్రమదాల భారిన పడి చనిపోతున్నరని,తలకు తీవ్రగాయల పాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక విలువైన ప్రాణాలు కోల్పోతున్నరనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బాంది, గ్రామస్తులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ లీడర్ల భరోసా..

**ప్రజాపక్షం/నర్సింహులపేటః** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దూరు రాములు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ లీడర్లు శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందించారు.మృతి చెందిన దూరు రాములు కుటుంబ సభ్యలను ఓదార్చి ,ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆదుకుంటామని హమీ ఇచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ లీడర్ మాజీ దేవస్థాన చైర్మన్ మిరియాల వెంకన్న,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్,నకరికంటి యాకయ్య,నకరికంటి శికప్రసాద్,ఉపేందర్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని నార్సింగి సబ్జెస్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఇ నర్సింలు తెలిపారు. బాచారం, పావన్నపేట వ్యవసాయ కనెక్షన్ ఫీడర్లకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగ దారులంతా సహకరించాలని కోరారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

**ప్రజాపక్షం/రామాయంపేట:** కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేట పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యూత్ కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయెది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు ఎవరు అదైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా ఉన్న మనం తప్పనిసరిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చౌదరి సుప్రబాత్‌రావు మాట్లాడుతూ యూత్ నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీవెంట మేము ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చౌదరి చరిత, ప్రవీణ్‌తో పాటు నాయకులు ఉమా మహేశ్వర్, హస్నోద్దీన్, రాజు యాదవ్, దోమకొండ శ్రీనివాస్, పొల్కం నాగార్జున బసన్నపల్లి శ్రీనివాస్, అల్లాడి వెంకటి, యూత్ అధ్యక్షులు రొయ్యల నవీన్‌కుమార్, ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్, కిరణ్‌సాగర్ పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే కవితక్క పోరాడింది



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** దొడ్డి కొమురయ్య జయంతి సంధర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే తొలి అమరుడు దొడ్డి కొమురయ్యనే అని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన తెలంగాణ జాగృతి, కవితక్క పోరాడుతుందన్నారు. నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం తర్వాత జాగృతి ప్రజల కోసం పనిచేస్తామన్నారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, నాయకులు చంటి శ్రీనివాస్ ,రంగరవేణి లక్ష్మ ణ్, జంగ అపర్ణ, యండి సల్మ, నవ్య, సుల్తానా, పవన్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ బైపాస్‌పై చోటు చేసుకుంది. కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ప్రకారం కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ అత్యాబ్ (21), స్నేహితుడు అబ్దుల్ రెహమాన్ (19)తో కలిసి గురువారం రాత్రి హౌజింగ్ బోర్డు కాలనీ నుంచి బొమ్మకల్ బైపాస్ వైపు కారులో వెళుతుండగా వీ కన్వెన్షన్ వద్ద ఎదురుగా ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు.మృతులు బిటెక్ చదువుతున్నారు. సంఘటనా స్థలాన్ని సిపి గౌష్ ఆలం, ఏసిపి విజయ్ కుమార్ పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి చెప్పారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డు ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో.. గ్రామ గ్రామాన ఇండ్ల నిర్మాణ పండుగ

– జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన షేక్ సాధుల్ల షేక్ ఇమామ్ భీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని శుక్రవారం గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కానుకగా చీరను ఎమ్మెల్యే అందజేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ...జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసిన సీఎంకి జగిత్యాల ప్రజల పక్షాన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల పట్టణంలో 4500 డబల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించామని పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందని వారు అన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామ గ్రామాన ఇండ్ల నిర్మాణ పండగ నెలకొంది అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వంతో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గట్టు సతీష్, గ్రామ సర్పంచ్ బత్తిని రవీణ మహేష్, ఉప సర్పంచ్ సునంద, వార్డు సభ్యులు గాదె మధు, చిలువేరి నాగరాజు, కార్యకర్తలు గాదె శ్రీనివాస్,అనవేని తిరుపతి, గుగ్గిళ్ల గంగన్న, శ్రీపాల్, గుటరాజ్‌పల్లి సర్పంచ్ వాసాల రాధ మల్లేష్, మాజీ ఎంపీటీసీ దమ్మ సురేందర్ రెడ్డి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

సిపిఎం పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం నిధులు దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి దండిగారి సంతోష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏయే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో ఈ వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా కౌన్సిలర్ల కనుసన్నాలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారు తప్పితే, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు అలాగే కోతుల బెడద ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం లో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు, చర్యలు తీసుకోవాలన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇండ్లను మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం వార్డులో ఎవరి ఇష్టానుసారం వారు అక్రమన చేసుకొని ఇండ్లకు తాళాలు వేసుకుంటున్న చూసి చూడనట్లు వివరిస్తున్న మున్సిపల్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం వారసంత టెండర్ పూర్తయి, మున్సిపాలిటీకి 40 నుండి 50 లక్షలు ఆదాయం వస్తున్నప్పటికీ వారసంతలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్లు పాలకవర్గాలతో కుమ్మక్కై వినియోగదారులను అమ్మకం దారులను, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజల్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్డూరి కిషోర్, గడ్డం శోభన్ లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పోవాలి:తెలంగాణలో మార్పు రావాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** రెండేళ్ల పాలనలోనే సీఎం రేవంత్ రెడ్డి పోవాలి, మార్పు రావాలి అనే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా కేసీఆర్ పోయి మార్పు రావాలనే నినాదంతోనే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారని స్పష్టం చేశారు. ఈ రెండేళ్ల కాలంలో రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇటీవలే రాజీనామా చేసిన పెద్దాయన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం జగిత్యాలలోని తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇంతకాలం పార్టీలో తన అడ్డు తొలగించుకునేందుకే నామినేటెడ్ పదవుల్లో జాప్యం చేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం పునరుద్ధరణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న విమర్శలు రాజకీయ కోణంలో మాత్రమే ఉన్నాయని.. కానీ పునరుద్ధరణ పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి సీ.ఆర్. పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలు మొత్తం ప్రాజెక్ట్‌లో చిన్న భాగమేనని తెలిపారు. ఈ మూడు బ్యారేజీలను పునరుద్ధరించడానికి సుమారు రూ.500 కోట్లలోపే ఖర్చవుతుందని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక వచ్చినా అమలు చేయలేదని గుర్తు చేశారు. ప్రాణహిత నది జలాలను వినియోగించుకునే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం సరైన డిజైన్ కూడా రూపొందించలేదని అన్నారు. బడ్జెట్‌లో కేవలం రూ.152 కోట్లు మాత్రమే కేటాయించడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కడెం, ఎస్ఆర్ఎస్పీ ద్వారా 100 టీఎంసీల నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు జీవనాధారమని, హైదరాబాద్ తాగునీరు, పారిశ్రామిక అవసరాలు, మూసి ప్రక్షాళన అన్నీ దీనిపైనే ఆధారపడుతున్నాయని చెప్పారు. మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే దాదాపు 18 లక్షల ఎకరాల సాగు భూమి, హైదరాబాద్ అవసరాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోతే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణను తక్షణమే చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని, లేకపోతే ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తెలంగాణ సమాజం క్షమించదని జీవన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల అభిమానానికి కృతజ్ఞతలు ప్రజా సేవ చేసే విషయంలో తప్పకుండా ఏదో ఒక పార్టీలో చేరాల్సిన ఆవశ్యకత ఉందన్న జీవన్ రెడ్డి భవిష్యత్ రాజకీయ నిర్ణయాలు అభిమానులు అనుచరుల అభిప్రాయం మేరకు తీసుకుంటానని అన్నారు. తనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న మరో రెండు వారాల్లో తాను ఏ పార్టీలో చేరుతాననేది మీడియా ద్వారానే ప్రకటిస్తానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా,గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శనాత్మక ధోరణిలో మాట్లాడిన జీవన్ రెడ్డి కేంద్రమంత్రి సీ.ఆర్. పాటిల్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.,రాష్ట్ర ప్రభుత్వాన్ని కడిగేయడం చూస్తే ఆయన బీఆర్ఎస్ లో చేరడం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. నాయకులు జున్ను రాజేందర్, కళ్ళెపెల్లి దుర్గయ్య, అశోక్,సురేందర్,ఉన్నారు.



## లక్కీ డ్రా విజేత ప్రకటన




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్‌లో ద బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణంలో శుక్రవారం లక్కీడ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై విజేతలను ప్రకటించారు. విజేతలకు కాల్ చేసి స్వయంగా ఎమ్మెల్యే అభినందించారు. మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండో బహుమతిగా రూ.50 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతిరవి వర్మ, నాయకులు గంగాధర చందు, మిడిదొడ్డి నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకుడు సత్యపాల్, పులి అజయ్, రాయుడులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి, ఎగిత అశోక్, కోరే రవీందర్, కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.

## గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువుల గాలికుంటూ వ్యాధి నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాలికుంటూ వ్యాధి నివారణ కోసం పశువులకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. గ్రామ పశు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఈ టీకాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్ , అధికారులు, రైతులు పాల్గొన్నారు.